# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు - 2006
## ఆగస్టు 1 - 7




# ఐ.ఎం.ఎస్. చట్టం గురించి ప్రజలుకు తెలయపరచడం.

## ప్రజలే కంపనీల ప్రవర్తనను పరిశీలించనీ!

## THE IMS ACT : MAKING IT KNOWN TO PEOPLE

*Let People Monitor Company Behaviours!*

**Breastfeeding Promotion Network of India - BPNI,**
A. P. State Branch, Hindupur - 515 201, Anantapur Dist. A.P.



Continued.....

**ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్టు నెల మొదటి వారము రోజులు తల్లిపాల వారోత్సవాలుగా వాబా (World Alliance for Breastfeeding Action) సంస్థ పర్యవేక్షణలో WHO, UNICEF, మరియు BPNI వంటి అంతర్జాతీయ, జాతీయ సంస్థల అనుబంధంగా జరుపబడుచున్నది.**

తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించి, సహకరించి, రక్షించుకోవడానికి **(to Protect, Promote & Support Breastfeeding)** ప్రతి సంవత్సరం ఒక క్రొత్త సందేశముతో ఈ వారోత్సవాలు జరుగుచున్నవి. **ఈ సంవత్సరం** WABA **సంస్థవారు తల్లిపాల సంస్కృతిని కాపాడుకోవడానికి రూపొందించిన అంతర్జాతీయ తల్లిపాల ప్రత్యామ్నాయాల అమ్మకపు చట్టము (International Code for Marketing of Breastmilk Substitutes) పై దృష్టి సారించారు.** మనదేశంలో **BPNI** వారు భారత ప్రభుత్వం రూపొందించిన **"తల్లిపాల ప్రత్యామ్నాయ చట్టం (IMS Act) గురించి ప్రజలకు తెలియజేయడం"** సందేశంగా తీసుకున్నారు.

**తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమైనవి.** బిడ్డ పుట్టినప్పటి నుండి మొదటి 6 నెలల కాలము తల్లిపాలు ఒక సంపూర్ణ ఆహారం. బిడ్డకు అవసరమైన అన్ని పోషక పదార్థాలు సమపాళ్ళలో ఉండడమే కాక అతి ముఖ్యమైన వ్యాధినిరోధక శక్తి, వెల కట్టలేని తల్లిబిడ్డల అనుబంధం, పెద్దయ్యాక వచ్చే వివిధరకాల దీర్ఘ కాలిక జబ్బులనుండి రక్షణ, మొదలగునవి తల్లిపాల వలన కలుగును. ఈ ఆరు నెలల కాలములో బిడ్డకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ఆహారము అవసరం లేదు. **బిడ్డకు చక్కటి శారీరక, మానసిక, సాంఘిక, ఆరోగ్య అభివృద్ధికి తల్లిపాలు ఒక గట్టి పునాది.**



**తన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడము వలన తల్లికి రొమ్ము క్యాన్సరు, అండాశయపు క్యాన్సరు, రక్తహీనత, ఎముకల బలహీనత మొదలగు జబ్బులనుండి రక్షణ, మరియు సహజ గర్భనిరోధక శక్తి కలుగును.**

ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సుమారు 10.9 మిలియన్ల 5 సంవత్సరాలలోపు పిల్లలు వివిధ కారణాలవల్ల చనిపోవుచున్నారు (మనదేశంలో 2.42 మిలియన్లు). ఇందులో మూడింట 2 వంతులు సంవత్సరములోపు పిల్లలు (మనదేశంలో 16 లక్షలు) ఈ మరణాలలో 60% పౌష్టిక ఆహార లోపం వలన జరుగుచున్నది. (Malnutrition due to inappropriate feeding Practices)

మొదటి 6 నెలల పూర్తి కాలం తల్లిపాలు మాత్రమే ఇప్పించినట్లయితే సుమారు 13% మరణాలను తగ్గించవచ్చుని, తరువాత 6 నెలల మీదట సరియైన అదనపు ఆహారము ప్రారంభించి, తల్లిపాలు 2 సంవత్సరాల వయస్సు వరకు ఇప్పించినట్లయితే మరో 6% మరణాలను తగ్గించవచ్చుని శాస్త్రీయంగా నిరూపించబడినది (Jones etal Lancet 2003).

## పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి

★ బిడ్డపుట్టిన గంటలోపే తల్లిపాలు ప్రారంభించాలి.

★ మొదటి 6 నెలల కాలం తల్లిపాలు మాత్రమే ఇప్పించాలి.

★ 6 నెలలు నిండిన పిదప తల్లిపాలతో పాటు సురక్షితమైన సరియైన ఇంటిలో వండిన అదనపు ఆహారము (Home Made Foods) ఇప్పిస్తూ

★ తల్లిపాలు 2 సం॥ల వయస్సు వరకు, వీలైతే ఇంకా ఎక్కువ కాలం ఇప్పించాలి.

**N.F.H.S. -2 (1999)** సర్వే ప్రకారం మన దేశంలో కేవలం 15.8% పిల్లలు మాత్రమే పుట్టిన గంటలోపే తల్లిపాలు త్రాగుచున్నారు. 41% పిల్లలు మాత్రమే మొదటి 6 నెలల కాలం తల్లిపాలు ఒక్కటే త్రాగుతున్నారు. 6 నెలలు పైబడిన పిల్లలలో కేవలం 33.5% మాత్రమే అదనపు ఆహారం తీసుకుంటున్నారు.



వలు సంవత్సరాలుగా తల్లిపాల ప్రత్యామ్నాయాలు (Milk Powders), శిశు ఆహారాలు (Infant Foods) తయారు చేసే పరిశ్రమలవారు ఆకర్షణీయమైన ప్రకటనలు, విలువైన బహుమతులు, వారి ఉత్పత్తుల ఉచిత శ్యాంపిల్స్ మొదలగు వాటితో తల్లులను మరియు ఆరోగ్య సిబ్బంధిని ఆకర్షించి **"తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమైనప్పటికి, తాము తయారు చేసే ఆహార పదార్థాలు కూడా తల్లిపాలతో సమానమైనవి"** అని నమ్మిస్తూ వస్తున్నారు. ఇలాంటి హానికర వ్యాపార పద్ధతుల (Harmful marketing Practices) వలన తల్లులు సంశయానికి గురియై బిడ్డలకు తల్లిపాలు ఇచ్చేవారి సంఖ్య నానాటికి సన్నగిల్లుచున్నది. దీనివలన పిల్లలకు శ్రేష్ఠమైన తల్లిపాలకు బదులు. పోతపాలు, పాల పొడులు బాటిల్ ద్వారా పిల్లలకు అందిస్తూ, పిల్లలను ఆనారోగ్యానికి గురిచేసు కుంటున్నారు.





పరిశ్రమలవారి ప్రోత్సాహక, వ్యాపార పద్ధతులను క్రమబద్ధీకరించడానికి (Regulating Promotion & Marketing Practices) అంతర్జాతీయంగా

1960 సంవత్సరం నుంచి ప్రయత్నాలు ప్రారంభమైనవి. WHA వారు 1981వ సంవత్సరంలో అంతర్జాతీయ తల్లిపాల ప్రత్యామ్నాయాల అమ్మకపు చట్టాన్ని తీసుకువచ్చారు.

ఈ చట్టం ఆధారంగా మన భారత ప్రభుత్వం వారు 1992వ సంవత్సరంలో "తల్లిపాల ప్రత్యామ్నాయాల చట్టం" (IMS Act) రూపొందించి 1993 ఆగష్టు నెల నుంచి అమలులో ఉంచారు. ఈ చట్టములోని కొన్ని లొసుగులను (Loopholes) ఆసరాగా తీసుకొని పరిశ్రమలవారు యథేచ్ఛగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ, తల్లిపాల సంస్కృతిని క్షీణింపచేస్తూవచ్చారు. అటు పిమ్మట భారత ప్రభుత్వం ఈ చట్టంలోని లొసుగులను సవరించి (Amendment) 2003వ సంత్సరంలో ఒక పరిపూర్ణ చట్టాన్ని తీసుకువచ్చింది. (IMS Act 1992 As Amended in 2003) ఈ చట్టం 2004వ సంవత్సరం జనవరిలోనించి అమలులో ఉన్నది. ఇన్ని చేసినప్పటికి పరిశ్రమల వారు చట్ట ఉల్లంఘున చేస్తూనే ఉన్నారు.

చట్టం గురించి అవగాహన మరియు చట్టం అమలుపై సరియైన పర్యవేక్షణ లేకపోవడమే దీనికి ముఖ్య కారణం.

**B.P.N.I.** వారు ఈచట్టాన్ని క్షుణ్ణంగా విశ్లేషించి చట్టంలోని వివిధ అంశాలను ఈ వారోత్సవాలలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియపరుస్తున్నారు.

## 1. ఏమిటీ చట్టం?



తల్లిపాల ప్రత్యామ్నాయాలు, పాల బాటిళ్ళు మరియు శిసు ఆహారముల ఉత్పత్తి, సరఫరా మరియు పంపకాలకై చేసే ప్రోత్సాహక మరియు వ్యాపార

పద్ధతులను క్రమ బద్ధీకరించుటే ఈ చట్టము యొక్క ముఖ్య ఉద్దేశ్యము. (Regulation of Production, Supply and Distribution of Infant Milk Substitutes, Feeding Bottles & Infant Foods.)

(తల్లిపాల ప్రత్యామ్నాయాలు అనగా 2 సంవత్సరములలోపు పిల్లలకు తల్లిపాలకు బదులుగా ఉపయోగించమని అమ్మబడే ఆహారం. ఉదాహరణకి Lactogen - 1, Lactogen-2, Nestogen - 1, Nestogen - 2, Amul Spray, Zerolac, Dexolac, Prosoyal, Simyil-MCT, Simyl, Neosure, తదితర పాలపొడులు.

శిశు ఆహారం అనగా తల్లిపాలు త్రాగుతున్న 6నెలల పైబడిన బిడ్డకు తల్లిపాలతో పాటు 2 సంవత్సరముల వయసు వరకు ఉపయోగించమని అమ్మబడే ఆహారం. ఉదాహరణకి - Nestem, Cerelac, Farex, Weano, Veelac, Infacare, First Foods, Dexrice, Easum, Any other Health Drinks.)

2. తరచుగా పరిశ్రమలవారు తమ ఉత్పత్తులను డాక్టర్లద్వారా లేదా తల్లులనే ప్రత్యక్షంగా కలుసుకోవడం ద్వారా ప్రోత్సహిస్తుంటారు.

ఈ చట్టప్రకారం 2ఏళ్ళలోపు పిల్లలకు పరిశ్రమలవారిచే తయారు చేయబడిన ఏలాంటి ఆహారమును వాణిజ్యపరంగా ప్రోత్సహించడం నిషేధించబడినది. (The Act bans Commercial Promotion of **baby food** for consumption of children under the age of two years)

3. ప్రస్తుత సమాజంలో వ్యాపారం ఎక్కువగా ప్రకటనలపై ఆధారపడిఉన్నది. ఈ ప్రకటనలు, ఉద్వేగాలకు గురిచేసేవిగా ఉంటాయి. వీటి ద్వారా తల్లులను తమ ఉత్పత్తులవైపు ఆకర్షిస్తున్నారు.




ప్రచార సాధనాల ద్వారా వీటికి సంబంధించిన ఏవిధమైనటు వంటి

ప్రకటనలు, ఏరూపంలో కూడా ఇవ్వడం నిషేధించబడినది. ఉదాహరణకు దిన పత్రికలు, మాస పత్రికలు, పక్ష పత్రికలు, కరపత్రాలు, టి.వి., రేడియో, సెల్‌ఫోన్‌ల ద్వారా ఎస్.ఎం.ఎస్. మరియే ఇతర ప్రచార సాధనాల ద్వారా (All Advertisements in any media is banned.)




4. తమ వ్యాపారాభివృద్ధికి బహుమతులు, ఉత్పత్తుల ఉచిత స్యాంపిల్స్ మరియు తమ ఉత్పత్తులతో పాటు సబ్బు / గిన్నెలు వంటి ఉపయుక్తాలను ఇవ్వడం ద్వారా తల్లులను మరియు ఆరోగ్య సిబ్బంధిని ప్రలోభ పెడుతుంటారు.




ఈ చట్ట ప్రకారం (ఎ) గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు. ఆరోగ్య సిబ్బంధికి ఉత్పత్తుల శ్యాంపిల్స్, బహుమతులు ఇవ్వడం. (బి) గర్భిణీ స్త్రీలను, పాలిచ్చే తల్లులను, ఆసుపత్రుల దగ్గర, ఇళ్ళదగ్గర, వ్యాపార స్థలాలో మరియు వర్తమానాలద్వారా కలుసుకోవడం నిషేధించబడినది. The Act bans Gifts and Free Samples to mothers & Healthcare providers & Contacting Pregnant Woman & Feeding Mother.)

5. పరిశ్రమలవారు, పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని పుస్తకాలను ప్రచురించి విరాళంగా ఇస్తుంటారు. ఇందులో చాలావరకు సరియైన సమాచారం ఉండకపోగా, తల్లిపాల ప్రాముఖ్యతను విస్మరించే విధంగా ఉంటాయి. వారు ఆసుపత్రులకు అవసరమైయ్యే పరికర సాధనాలు,

తల్లులకు ఉపయోగపడేటటువంటి కొన్ని వస్తువులను విరాళంగా కూడా ఇస్తూ ఉంటారు.




ఈ చట్ట ప్రకారం వారి ఉత్పత్తులను, ప్రచురితాలను, పరికర సాధనాలను, తల్లులకు, ఆరోగ్య సిబ్బంధికి విరాళంగా ఇవ్వడం నిషేధించబడినది. (Donation of baby foods, Educational Material and equipment to health care system or to mothers directly is banned.)




6. పరిశ్రమలవారు తమ ఉత్పత్తుల ప్యాకింగులపై తల్లిబొమ్మ, ఆరోగ్య వంతమైన బిడ్డ బొమ్మ లేక తల్లీ బిడ్డలబొమ్మలను, సంబంధిత కార్టూన్లను ప్రచురిస్తూ ఉంటారు ఇవి తల్లులను ఆకర్షించే విధంగా ఉంటాయి.




చట్ట ప్రకారం ఇవన్నీ నిషేధించబడినవి.

(Pictures of an Infant, a woman or both or a graphic on the lable of these products is banned)

7. ఆస్పత్రులలో, మందుల షాపులలో వారి ఉత్పత్తులను ప్రోత్సహించే బోర్డులు, క్యాలెండర్లు తదితర ప్రోత్సాహిత ప్రచురితాలను ప్రదర్శించడం (Displaying in Healthcare System & Chemist Shops) నిషేధించబడినది.

ఆరోగ్య సిబ్బంధికి గాని వారి బంధువులకు గాని బహుమతులను ఇవ్వడం,




ఆర్థిక సహాయం చేయడం నిషేధించబడినది.

ఆరోగ్య సిబ్బంధికి, ఉన్నత విద్యలకు, పరిశోధనలకు మరియు వారి సంఘాలు నిర్వహించే శాస్త్రీయ సమావేశాలు, సభలకు ఆర్థిక సహాకారం అందించడం నిషేధించబడినది. (Act Bans Sponsorships)




8. తమ పరిశ్రమ తరపున పనిచేసేవారికి కమీషన్ ఇచ్చి వ్యాపారాభివృద్ధి చేసుకోవడం నిషేధించబడినది. (Act bans Payments of Commisions to company Staff)

9. చట్ట ఉల్లంఘన చేసినవారికి 6 నెలల నుంచి 3 సంవత్సరముల వరకు జైలు శిక్ష మరియు రూ. 2,000 నుంచి 5,000 వరకు జరిమానా విధించబడును.



# బాధ్యత గల పౌరులుగా మనం ఏం చేయాలి?

1. 2 సంవత్సరములలోపు పిల్లలకు ఇవ్వవలసిన ఆహారపద్ధతుల గురించి సరియైన శాస్త్రీయ సమాచారం తెలుసుకొని ఉండాలి. **(Correct & Scientific Information on Infant & Young Child Feeding)**

2. పాలపొడులు, పాల బాటిళ్ళు, శిశు ఆహారం వలన కలిగే నష్టాలను తెలుసుకొని ఉండాలి.

3. తల్లిపాల సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రభుత్వము రూపొందించిన చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలి.

4. చట్ట ఉల్లంఘనను గమనించినట్లయితే స్థానిక శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యుల దృష్టికి తీసుకెళ్ళాలి. స్త్రీ, శిశు సంక్షేమ శాఖవారికి ఉత్తరాల ద్వారా తెలియబరచాలి.

5. టి.వీ.లలో చట్ట ఉల్లంఘన గమనిస్తే సంబంధిత ఆపరేటర్లకు చెప్పి ప్రసారాలను నిలిపించాలి. మరియు జిల్లా కలెక్టర్, ప్రాంతీయ రెవెన్యూ అధికారి, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలి.

6. నిరసన ఉత్తరాల ద్వారా పరిశ్రమలవారికి వారు చేసిన చట్ట ఉల్లంఘనను తెలియపరచాలి.

7. భారత ప్రభుత్వం ఈ క్రింద తెలియబరచిన సంస్థలకు చట్ట ఉల్లంఘనను కోర్టు దృష్టికి తెచ్చే అవకాశం కల్పించింది.

1. **Breastfeeding Promotion Network of India (BPNI),**
BP-33, Pitampura, Delhi - 110088 ✆ 011-27343608,

2. **Association of Consumer Action on Safety and Health (ACASH),**
Room No. 21, Lawyer's Chambers,
R.S. Sapra Marg, Mumbai - 400 002 ✆ 022-23886556, 022-23887354

3. **Indian Council for Child Welfare,**
4, Deen Dayal Upadhyay Marg,
New Delhi - 110002 ✆ 011-23239539, 23232427,

4. **Central Social Welfare Board,**
B-12, Qutab Institutional Area,
New Delhi - 110016. ✆ 011-26960059, 26960060,

**తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యము. క్షీర జంతువుల వర్గానికి చెందిన మానవులలో, ప్రతి తల్లికీ తనబిడ్డకు సరిపడునన్ని పాలు ఇవ్వగలశక్తి కలదు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.**

పిల్లల ఆరోగ్యానికి భారత ప్రభుత్వం రూపొందించిన చట్టం గురించి తెలుసుకొని కంపనీల వ్యాపార పద్ధతులను పరిశీలిస్తూ ఏవేని ఉల్లంఘనలు గమనించినట్లైతే పై సంస్థల వారికి తెలియపరచడం అందరి బాధ్యత.

**Issued by** : **Breastfeeding Promotion Network of India,**
A. P. State Branch, Hindupur - 515 201, Anantapur Dist. A.P.

**Resource :** 1. **WBW - 2006 Action Folder. BPNI,**
BP-33, Pitampura, Delhi - 110088.

2. **The Law to protect, Promote and Support Breastfeeding,**
The Infant Milk Substitutes, Feeding Bottles and Infant Foods
(Regulation of Production, Supply and Distribution)
Act, 1992, as Amended in 2003 (IMS Act)

**Prepared by :** **Dr. K. Kesavulu,**
BPNI - AP State Co-ordinator,
Civil Surgeon Paediatrician, Dist. Hospital, (A.P. V.V.P.),
Hindupur - 515 201 A.P.